

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,19 మే 2025 | 8 పేజీలు


## అభివృద్ధి సంక్షేమమే

# తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**- కాకినాడ సిటీ నియోజకవర్గ మహానాడులో వనమాడి కొండబాబు జ్యోతుల నవీన్**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశం లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సూర్య కళామందిరం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గ మహానాడు పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జ్యోతులనవీన్, సీనియర్ నాయకులు చిక్కాల రామ చంద్రరావు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, నియోజక వర్గ పరిశీలకులు దేశంశెట్టి వెంకట లక్ష్మీనారాయణ, మరియు తెలుగు దేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేసి అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో బిసి,ఎస్సీ,మైనారిటీ, వాణిజ్య, మహిళ, యువత, కార్మికుల సంక్షేమంపై పలు తీర్మానాలు చేసి ఆమోదింప చేశారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి గూడు, గుడ్డ, నీడ, అందించాలని ఆశయంతో ఆనాడు

- తరువాయి 2లో..



## పెద్దాపురంలో

# మిని మహానాడు

**- నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే రాజప్ప**

**- వేలాది సంఖ్యలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు**

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఆదివారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక సుధా కాలనీలో గల పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్.టి.రామా రావు విగ్రహానికి ఎమ్మెల్యే రాజప్పతో సహా టిడిపి నాయకులందరూ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీహామీని నెరవేర్చడం తథ్యమని, ఇప్పటికేకొన్ని హామీలను పూర్తిచేయగా, మిగిలిన హామీలను కూడా అమలు చేయనున్నట్లు ఆయనతెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు గోళ్ళ వెంకట రమణ,

- తరువాయి 2లో..

## నిడదవోలులో రైతులకు రూ.1.99 కోట్ల విలువైన

# 100 వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ

- తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి
- నిడదవోలు నియోజకవర్గంలో 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- త్వరలో రైతుల నుండి మిగులు ధాన్యం కొనుగోలుకు చర్యలు
- ఎర్రకాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం
- వారం రోజుల్లో రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందించేందుకు చర్యలు
- కౌలు రైతులను ఆదుకునేందుకు ఎల్లవేళలా కూటమి ప్రభుత్వం సిద్ధం
- త్వరలో అన్నదాత సుఖీభవ క్రింద రైతుల ఖాతాల్లో రూ.20,000 జమ - మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** శింగవరం గ్రామంలో రూ. 53.08 లక్షల అంచనా వ్యయంతో జలజీవన్ మిషన్ పథకం క్రింద ఏర్పాటు చేసిన 60000 లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంక్, పైపులైనులు, బోరు మరియు కుళాయిల ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. శింగవరంలో రూ. 22.34 లక్షల విలువైన 11 యంత్ర పరికరాలు సబ్సీడీకి అందజేశారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలంలోని శింగవరం గ్రామంలో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నదాత సుఖీభవ పథకం వివరాలు, ఎర్రకాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం, రైతన్నలకు యంత్ర పరికరాల పంపిణీ, నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ల అంశం తదితర వివరాలు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు,

- తరువాయి 2లో..

## సోమవారం మే 19వ తేదీన

# యధావిధిగా పిజిఆర్ఎస్..

**- పిజిఆర్ఎస్‌లో అందచేసిన అర్జిల పరిష్కార స్థాయి 1100 డయల్ చేసి తెలుసుకోవచ్చు**

**- వెబ్సైట్ నందు నమోదు చేసుకునే వెసులుబాటు**

**-వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 మీ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యలు పరిష్కారం కోసం జిల్లా, డివిజన్ మండలస్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ మే19వ తేదీ సోమవారం రోజున యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పిప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం “1100 – మీకోసం కాల్ సెంటర్” కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. అర్జీలు పరిష్కారం కోసం అర్జీదారులు వెబ్సైట్ నందు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని తెలియ చేశారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ ,మండల కేంద్రంలో మే 19 ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు,జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకువొచ్చిఫిర్యాదు చెయ్యకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు

- తరువాయి 2లో..

# అభివృద్ధి సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం





మొదటిపేజి తరువాయి

నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పేద వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి అని గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అనేక వేధింపులకు గురిచేసిన ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీని అధికార గెద్దనెక్కించేందుకు ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమించారని, అటువంటి కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమమే కోసం ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్వర్గీయ నందమూరితారకరామారావు జయంతిని పురస్కరించుకొని మే 27, 28, 29 తేదీలలో రాష్ట్ర మహానాడు నిర్వహించడం, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలో మహానాడు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు.

చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ పేద వర్గాలకు పింఛన్ అమలు, కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 45 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎన్ని ఆటుపోట్లు ఎదుర్కొన్న పేద వర్గాల కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ నేను తెలుగుదేశం పార్టీ కార్యకర్తను అని గర్వంగా చెప్పుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అటువంటి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవ చేయడం మనమందరి అదృష్టమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, పెంకే శ్రీనివాస బాబా, కొండమూరి సత్యనారాయణ, పినపోతు తాతారావు, వి.వై.ఏసుదాసు, బోళ్ల కృష్ణ మోహన్, తుమ్మల రమేష్, కలగా శివరాణి, ఎం.వి.డి.మెంటారావు, మల్లిపూడి నాగదీపిక, బంగారు సూర్యావతి, గుజ్జు దుర్గ, కటకంసెట్టి ప్రభాకర్, కొల్లాబత్తుల అప్పారావు, బచ్చు శేఖర్, వనపర్తి బద్రి, ఎం.ఎ.తాజుద్దీన్, తుమ్మల సునీత, బోనేపల్లి శ్రీనివాస్, దండుప్రోలు నాగబాబు, ఎస్.కె.రహీమ్, ఒమ్మి బాలాజీ, పంతాడి రాజు, చొల్లంగి వీరబాబు, బాలసాడి రంగారావు, సీకోటి అప్పలకొండ, అంబటి చిన్న, చెక్కా శ్రీనివాస్, గుజ్జు లక్ష్మణరావు, మల్లాడి గంగాధరం, మూగు రాజు, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, గాది శివరామకృష్ణ, కోపనాతి నాగకుమారి, బంగారు సత్యనారాయణ, వడిసెల దాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ బ్రిడ్జిల ప్రదేశాలను పరిశీలించిన ఎంపి,ఎమ్మెల్యే,ఆప్కాబ్ ఛైర్మన్

## - రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం

**ఉంగుటూరు,మేజర్న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేవలం ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పరిపాలన ఆమోదం లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు, చేబ్రోలు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్న ప్రదేశాలను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం పర్యవేక్షించడం వల్ల రాష్ట్రంలోనే మొదటి సారి ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీ తెలిపారు.భీమడోలు,కైకరం,చేబ్రోలు, ఉంగుటూరు వద్ద రూ.450 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ఓబిల నిర్మాణం ఆరేడు నెలల్లో ప్రారంభమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. వీటి నిర్మాణం వల్ల రైల్వే ట్రాక్‌లవద్ద గంటల తరబడి నిరీక్షించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మిగిలిన రైల్వే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. రైల్వే సమస్యలు పరిష్కరించాలని అడిగిన వెంటనే సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రినారా లోకేష్ నాయకత్వంలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరుకు శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడుగన్ని వీరాంజనేయులు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం చర్చిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇతరత్రా అభివృద్ధి పనులను ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎంపీ పనిచేస్తున్నారని తెలిపారు.

# ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో 100%ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలిబి ఆదివాసి జేఏసీ డిమాండ్..



**రాజవొమ్మంగి,మేజర్న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో ఐదో షెడ్యూల్ ప్రకారం 100% ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని ఆదివాసి జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మండల ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినహామీలను నిలబెట్టుకోవాలని 170 యాక్ట్ ప్రకారం గిరిజన హక్కులు కాపాడి చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ లో గిరిజన నిరుద్యోగ యువత నానాటికి పెరిగిపోతున్నారని ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ని ప్రకటించాలని లేకుంటే ఏజెన్సీ లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపి గోము వెంకటలక్ష్మి, జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, లోతా రామారావు, వజ్రపు అప్పారావు, గంప నాగరాజు, సింగిరెడ్డి అచ్చా రావు తదితరులు ఉన్నారు.

# పెద్దాపురంలో మిని మహానాడు

మొదటిపేజి తరువాయి

పెద్దాపురం మున్సిపల్‌మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ,అడబాల కుమార స్వామి, కొత్తెం కోటి, నియోజకవర్గంలో గల టిడిపి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిడదవోలులో రైతులకు రూ.1.99 కోట్ల విలువైన100 వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ..

మొదటిపేజి తరువాయి

డిప్యూటీ సీఎంల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అందులో భాగంగా వ్యవసాయాధారిత నియోజకవర్గమైన నిడదవోలులో రైతులకు రూ.1.99 కోట్ల విలువైన 100 యంత్రపరికరాలుసబ్సిడీ క్రింద అందించామని తెలిపారు. ఇందులో ప్రభుత్వం అందించే సబ్సిడీ రూ. 85.13లక్షలు అన్నారు. నిడదవోలు మండలంలో రూ. 85.60 లక్షల విలువైన 42 యంత్ర పరికరాలు పంపిణీ చేయగా అందులో సబ్సిడీ రూ.36.24 లక్షలు అని తెలిపారు. సింగవరం గ్రామంలో రూ. 22.34 లక్షల విలువైన 11 యంత్ర పరికరాలు పంపిణీ చేశామని, అందులో ప్రభుత్వం అందించే సబ్సిడీ రూ.9.50లక్షలుఅనివివరించారు. అధికారుల తో ప్రత్యేకంగా చర్చించి నిడదవోలు నియోజక వర్గానికి పెద్దసంఖ్యలో యంత్రపరికరాలు అందించే ఏర్పాటు చేశామన్నారు. రైతు సేవా కేంద్రాల ఏర్పాటు ద్వారా తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేశామన్నారు. అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిడదవోలు నియోజకవర్గంలోనే కొనుగోలు చేశామన్నారు. త్వరలో రైతుల నుండి మిగులు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడానని తెలిపారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచాలన్న రైతుల విజ్ఞప్తిని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. రైతులందరికీ మేలు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు.గతంలో రైతు భరోసా క్రింద కేవలం రూ.13,000 ఇచ్చేవాళ్లని, ప్రస్తుతం కేంద్రం అందించే రూ.10,000 సాయంతో కలిపి కూటమి ప్రభుత్వం మరో రూ.10,000 జత చేసి రైతాంగానికి రూ.20,000 ఆర్థికసాయం అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు.

**- ఎర్రకాలువ ముంపుకు శాశ్వత పరిష్కారం.. త్వరలోనే రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందించేందుకు చర్యలు**

మరో వారం రోజుల్లో రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ వస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఎర్రకాలువ ముంపుకు శాశ్వత,దీర్ఘకాలిక ప్రణాళిక చేస్తున్నామని వివరించారు. త్వరలో జరిగే కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ అంశం తీసుకువెళ్లి చర్చిస్తానన్నారు. కౌలు రైతుకు పూర్తిస్థాయిలో సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 2024 జులైలో సంభవించిన భారీ వర్షాల ధాటికి ఎర్రకాలువ ముంపుకు గురై రైతాంగాన్ని ఛిన్నాభిన్నం చేసిందని తెలుపుతూ వారందరికీ ఇన్ ఫుట్ సబ్సిడీ అందిస్తామని నాడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట ఇచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ తో పాటు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం మే 19వ తేదీన యధావిధిగా పిజిఆర్ఎస్..

మొదటిపేజి తరువాయి

నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా,గతంలో అందచేసిన అర్జీల స్థాయి కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సత్వర పౌర సేవలను పొందేందుకు 9552300009ను తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ప్రజలకి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# హైందవ పరిరక్షణ అందరి భాధ్యత- గరిమెళ్ల



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** శ్రీ బ్రాహ్మణ అభివ ృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఇంద్రపాలెం గోశాల నందు ఉచిత ఉపనయన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి గౌరవాధ్యక్షులు పండిత గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మలు జ్యోతి ప్రజ్వలన చేయగా పూజ్యం నాగేంద్ర శర్మ చే కృష్ణవిగ్రహానికి పుష్పమాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. రోటరీ గ్రీన్ సిటీ క్లబ్ అధ్యక్షులు కందాలం రవి ప్రత్యేకతగా అతిధిగా పాల్గొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల హైందవ సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. భారతదేశం వంటి పవిత్ర భూమిలో భగవంతునితో పాటు అనేకమంది మహనీయులు జన్మించి నడయాడిన ప్రదేశమని వివరించారు. వాటి రక్షణకు మనం నిత్యము క ృషి చేయాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. సంఘ గౌరవ అధ్యక్షులు గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మ మాట్లాడుతూ ఉచితంగా ఉపనయన కార్యక్రమం నిర్వహించడం అశ్వమేధ వంటి యాగాలు చేసిన పుణ్యం మనందరికీ లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నవయసులోనే ఉపనయినాది సంస్కారాలు తమ పిల్లలకు జరిపించాలని దాని ద్వారా మన హిందూ ధర్మము, మత గొప్పతనము,మంత్ర బలము పిల్లలకు తెలియ పరిచేందుకు అవకాశం ఉంటుందని గరిమెళ్ళ అన్నారు. సాధ్యమైనంతవరకు సంధ్యావందన కార్యక్రమం నిర్వహిస్తే భగవంతుని అనుగ్రహంతో పాటు గాయత్రీ దేవి కరుణాకటాక్షాలు తప్పక లభిస్తుందని వారి నిత్యజీవితంలో ఉన్నతమైన స్థానంలో నిలబడేందుకు ఉపకరిస్తుందని తద్వారా క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కొనసాగిస్తారని గరిమెళ్ళ ఆశీర్వదించారు.సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పవిత్రమైన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తలపెట్టినప్పుడు సంఘ సభ్యులు, మిత్రులు, దాతలు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అని అందుకే ఎంతో పవిత్రమైన గోశాలలో ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఏ పవిత్ర కార్యక్రమం అయినా గోశాలలో నిర్వహిస్తే భగవంతునికి అత్యంత ప్రీతికరమౌడమే కాకఈ కార్యక్రమంలో పాల్గొని ఉపనయన సంస్కారాన్ని స్వీకరించిన పిల్లలకు మంచి భవిష్యత్తు భగవంతుడు అనుగ్రహిస్తారని పసుమర్తి చెప్పారు.గోశాల నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు, కార్యక్రమానికి అన్నప్ప సోమయాజులు, కప్పగంతుల సాయిరాం శర్మ, సవితుల శరత్, మల్లాది జగన్నాథ అవధానులు, ముష్టి రాజు, విష్ణుబోట్ల సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, సత్యనారాయణ, ఈరంకి గోపాలకృష్ణ, కందాల రవి, నిట్టల వెంకట సత్యనారాయణ, మారెళ్ళపూడి రామశేషు, దేవులపల్లి వెంకట సత్యసాయి శర్మ, మర్ల జగన్నాథ శర్మ, మర్ల అరుణ కుమార్, నాగదేవర లక్ష్మీనారాయణ శర్మ, చీమలకొండ కృష్ణమూర్తి, అగ్ని మామయ్య, ఎం.సాయి కృష్ణ, నిట్టల వెంకట భాస్కర రామశర్మ, ఆకళ్ళ ప్రసాద్, ఎర్లప్రగడ వీర ప్రభాకరరావు, పులకుర్తి నాగ వరప్రసాద్, ఆకళ్ళ నాగేశ్వరశర్మ, రత్నవల్లి చల్లా వెంకటరామయ్య, కందర్ప గోపాలకృష్ణ,అచ్యుతరామలక్ష్మి, సుబ్రహ్మణ్యం, వడ్డాది ప్రకాష్‌తోపాటు పలువురు సహకరించారని సత్యనారాయణ మూర్తి తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా రావులపాలెంలో యువకుల రక్తదానం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకులపై పాకిస్తాన్ తీవ్రవాదులు విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయినవారి భార్యలు నుదిటిపై చెరిగిన పసుపు కుంకాలకు మద్దతుగా భారత ప్రభుత్వం తీవ్రవాదులను అంతం చేయడానికి జరిపిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారతదేశం మొత్తం విజయోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో యుద్ధంలో అసువులు బాసిన వీర జవాన్లకు మద్దతుగా రావులపాలెంలోని టీం 'నేను సైతం' యువకులు రక్తదానం చేసి తమ సంఘీభావాన్ని తెలిపారు. రావులపాలెంలోని సి.ఇర్.సి. సేవ సంస్థలో ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరాన్ని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు టీం నేను సైతం గౌరవ అధ్యక్షుడు తాడి నాగ మోహన్ రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భద్రత కోసం ఎందరో మహానుభావులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, అందులో భాగంగా వీర జవాన్లకు మద్దతుగా టీం నేను సహితం సేవా సంస్థ సభ్యులు, యువతి, యువకులు రక్తదానం చేయడంఅభినందనీయమన్నారు.ఈసందర్భంగా రక్తదానం చేసినవారిని ప్రత్యేకంగామెమెంటోలు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు .ఈకార్యక్రమంలో సిఆర్‌సి డైరెక్టర్లు కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, రుద్రరాజు సీతారామాంజనేయ రాజు, కట్లముడి సూర్యనారాయణ (సూర్య),టీం నేను సైతం సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో దివంగత నేత స్వర్గీయ వరుపుల జోగిరాజు (రాజా) జ్ఞాపకార్థం బొదిరెడ్డి గోపి యువసేన ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రాజా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగతనేతరాజా పేరు మీద ఈటోర్నమెంట్ నిర్వహించడం ఆయన జ్ఞాపకాలు గుర్తు చేయడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు.రాజా క్రీడల్లో ఎక్కువగా పాల్గొనేవారని అందులో క్రికెట్ అంటే ఎక్కువగా మక్కువ చూపించేవారన్నారు. అలాగే యువకులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆమె కోరారు. క్రీడల ద్వారా శరీర దారుద్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.క్రీడల ద్వారా యువత ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చుని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలోకౌన్సిలర్ బోదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామీ, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నాగబాబు, కడింశెట్టి వాసు, అనంతరం రాజు,ఎన్‌డిఏ కూటమి శ్రేణులు బాబి, శ్రీధర్, యాల జగదీష్, అంబటి వల్లభ(బుజ్జి)తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ 50 వేలు(షీల్డ్), ద్వితీయ బహుమతి రూ. 30వేలు(షీల్డ్),తృతీయబహుమతి రూ. 15వేలు(షీల్డ్) అందించేందు కు కమిటీ సభ్యులు ప్రకటించారు.

# భారత సైనిక దళాలకు సంఘీభావంగా ర్యాలీ






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావంగా రంపచోడవరంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. యుద్ధంలో చనిపోయిన వీర జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన భారత సైనికులు అందరికీ మనమందరం రుణపడి ఉన్నామన్నారు. మన రాష్ట్ర జవాన్ మృతి పట్ల వారికి సంఘీభావం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కులాలకు, మతాలకు రాజకీయాలకు అతీతంగా పాల్గొన్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ జవాన్ గోవిందరావు ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, సురేష్ బాబు, అనంత మోహన్, అడబాల బాపిరాజు, నిరంజనీదేవీ, రంపచోడవరం ముస్లిం మత పెద్దలు ఎమ్ డి గౌస్ మొహియుద్దీన్, సాయిబాబా గుడి పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు, సిఎస్ఐ చర్చి పాస్టర్ జ్ఞానానందం, జమాల్ ఖాన్, చోటు, పోలీసులు, ప్రజల, అధికారులు, పలు మండలాల కూటమి పార్టీల శ్రేణులు ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని, జాతీయ జెండాలతో సైనికులకు సంఘీభావం తెలిపారు.

# పోలేరమ్మ జాతరకు విచ్చేసిన అతిధులను ఉర్రూతలూగించిన సిద్దు ఆర్కెస్ట్రా టీం



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఖండవల్లి గ్రామంలో గత రెండు రోజులుగా భారీ స్థాయిలో జరుగుతున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో మే 17వ తేదీ రాత్రి తాడేపల్లిగూడెం చెందిన రాక్ స్టార్ ఈవెంట్ సిద్దు ఆర్కెస్ట్రా వారి ప్రదర్శన నిర్వహించారు. జాతర నిమిత్తం ఉభయ రాష్ట్రాల్లో నివసించే ఖండవల్లి గ్రామానికి చెందిన వారు భారీ స్థాయిలో గ్రామానికి రావడంతో గ్రామం కిటకిటలాడింది. ఇలా బయట నుండి విచ్చేసిన అతిధులు జాతర మహోత్సవంలో పాల్గొని ఈ ఆర్కెస్ట్రా ఈవెంట్ కు హాజరై ఉత్సాహంగా తమకు నచ్చిన పాటలు పాడించుకుని ఈవెంట్ ను జయప్రదం చేయటం పట్ల పోలేరమ్మ జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.అందరినీ ఆకట్టుకొన్న ఈ ఈవెంట్ ను చూడడానికి అధిక సంఖ్యలో మహిళలు విచ్చేయడంతో గ్రామం అంతా కలకల్లాడింది. మే 18వ తేదీ ఉదయం గ్రామస్తులు నైవేద్యాలు పెట్టుకుంటున్నారని ఈరోజు సాయంత్రం భారీ స్థాయిలో జరిగే బాణాసంచా ప్రదర్శనను ప్రతి ఒక్కరు తిలకించి ఆనందించాలని ఉత్సవ కమిటీ వారు కోరారు.

# ఎన్-95 మాస్కులు ఆరోగ్య సంరక్షణ రంగానికి ఎంతో మేలు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : కరోనా మళ్లీ కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న తరుణంలో, ముందస్తు జాగ్రత్త చర్యలుగా కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ అందించిన 5,000 ఎన్-95 మాస్కులు ఆరోగ్య సంరక్షణ రంగానికి ఎంతో మేలు చేయగలవని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.పి.ఆర్. విఠల్ పేర్కొన్నారు,

ఆదివారం ఆయన చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎం పి ఉదయ్ శ్రీనివాస్ ఔదార్యంతో కొనుగోలు చేసి తీసుకువచ్చిన మాస్క్‌లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రావు సత్య గోపాల్ అక్షయ్, నున్న దొరబాబు చేతులు మీదుగా ఆసుపత్రి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విఠల్ మాట్లాడుతూ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యతగా పెట్టి చర్యలు తీసుకుంటున్నారనే అంశం స్పష్టమవుతోందని అన్నారు. ఈ విధంగా రాజకీయ నాయకులు ప్రజల సంక్షేమం కోసం ముందడుగు వేయడం ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. కరోనా వంటి సంక్షోభంలోకుడా ధైర్యంగా సేవలు అందించెందుకు ఇటువంటి సహకారం స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. ఇప్పటికే ఆసుపత్రి అభివృద్ధికి పలు ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ దిశగా అడుగులు వేయడం అభినందనీయ మన్నారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అందించిన మాస్క్‌లు వైద్యులకు,సిబ్బందికి ఎంతో ఉప యుక్తం అవుతాయని తెలిపారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రావు సత్య గోపాల్ అక్షయ్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక క్యాన్సర్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ యూనిట్ స్థాపనకు లోక్‌సభ సభ్యుడు ఉదయ్ శ్రీనివాస్ ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ యూనిట్ ద్వారా సమగ్ర క్యాన్సర్ చికిత్స సేవలు, ల్యాబ్ పరీక్షలు, కీమోథెరపీ, అవసరమైన యంత్రాలు, నిపుణుల సలహాలు తదితర సేవలు అందుబాటులో ఉండనున్నాయన్నారు.

ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలు అందించేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చొరవ క్యాన్సర్ రోగులకు సత్వర మేలు జరుగుతుందని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రావు సత్య గోపాల్ అక్షయ్ తెలిపారు. నున్న దొరబాబు మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్య సేవలు అందించడంలో మంచి ప్రగతి కనబరుస్తూ అరుదైన వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు నిర్వహించి కీర్తిని చాటుకుంటుందని తెలిపారు. ఈ హాస్పిటల్‌లో సమర్ధవంతమైన పర్యవేక్షణ, నిపుణులైన వైద్యులు, ఆధునిక వైద్య పరికరాలు, అత్యవసర సేవలు రోగులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిజిహెచ్ ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో గొప్ప అభివృద్ధిని సాధిస్తున్న తరుణంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో రాబోయే అయిదేళ్లలో కాకినాడ జిజిహెచ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో అగ్రగ్రామిగా నిలువ నుందని నున్న దొరబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, ఏఆర్ఎమ్‌వో డాక్టర్ వై.లావణ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ యమున,హెల్త్ ఇన్‌స్పెక్టర్ సువర్ణ రాజు తదితరులు ఉన్నారు.

# విద్యార్ధులకు కథలు, పద్యపఠనంపై అవగాహన



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్ధులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. అలాగే సాహిత్యంపై, పద్యపఠనంపై ఆశక్తిని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, తాడిగడప సుబ్బారావు, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్ధులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత శౌర్యానికి ప్రతీకగా తిరంగా ర్యాలీ






**రావులపాలెం, మేజర్ న్యూస్** : పాకిస్థాన్‌పై భారత సైన్యం కనబరచిన శౌర్యానికి ప్రతీకగా సాధించిన విజయానికి గర్వంగా కూటమి ప్రభుత్వం తిరంగా ర్యాలీ చేపట్టింది. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణరెడ్డి, కూటమి నాయకులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తిరంగా ర్యాలీ నిర్వహించారు. రావులపాలెం టిడిపి క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ వెంబడి నాలుగు రోడ్లజంక్షన్ వరకు ర్యాలీ జరిపగా స్థానిక ప్రజలు ర్యాలీకి మద్దతు పలికారు. భారత సైన్యం కనబరిచిన అసమాన శౌర్యానికి ప్రతీకగా జై జై ధ్వనులతో రావులపాలెం పట్టణం మారు మ్రోగింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో అనేక మంది చనిపోయారు. మహిళల సింధూరాన్ని చెరిపివేశారు. ఉగ్రవాదులు చేపట్టిన దుశ్చర్యలకు యావత్ భారత ప్రజలు రగిలిపోయారు. జరిగిన ఘటనకు భారత్ కన్నెర్ర చేసింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రభుత్వం ప్రతిఘటన చర్యలు చేపట్టింది. కొంతమంది ఉగ్రవాదులను హతమార్చారు. ఉగ్రవాదాన్ని అణిచివేయటమే లక్ష్యంగా భారత సైనికులు పాక్ కు గట్టిగా సమాధానం ఇచ్చారు. సమరంలో పాకిస్తాన్ జరిపిన దాడులను తిప్పి కొట్టడమే కాదు భారత ప్రజల ప్రాణానికి నష్టం కలగకుండా జాగ్రత్త వహిస్తూ యుద్ధానికి సిద్ధపడి పాక్ పై భారత సైనికులు పై చేయి సాధించారు. సాధించిన విజయానికి గర్వంగా అమరులైన వీర జవాన్ లకు జోహార్లు అర్పిస్తూ బండారు సత్యానందరావు తిరంగా ర్యాలీ నిర్వహించి మంచి సందేశాన్ని ఇచ్చారు.

# ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం హర్షిస్తూ తిరంగా ర్యాలీ



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : జగ్గంపేటలో ఆదివారం భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడి నిరసిస్తూ, ఆపరేషన్ సింధూర్ విజయవంతం హర్షిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద నుంచి కాకినాడ మెయిన్ రోడ్డు మీదుగా సుమారు 100 మందితో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కన విశ్వేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క శక్తి తెలియజేశామన్నారు. దేశ రక్షణ కోసం ప్రధాని మోడీ తీసుకుని ఏ నిర్ణయానికైనా 140 కోట్ల మంది ప్రజలకు మద్దతు ఉంటుందన్నారు. పాకిస్తాన్లో ఏ ఒక్క సామాన్యుడికి నష్టం జరగకుండా పాకిస్తాన్ మిస్సైల్స్ ను గాల్లోనే కూల్చి భారత్ వ్యాధిని చాటి చెప్పిందన్నారు. బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు కామినేని జయ శ్రీ మాట్లాడుతూ ఉగ్రవాదులను వేరువేసేందుకు భారతదేశం ముందుంటుందన్నారు. జగ్గంపేట అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ దేశ పరిరక్షణకు సైనికులు చేస్తున్న కృషిని మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ దేశ సైనికులను సాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు,కొత్త కొండ బాబు,బొండా.రంగా,పాబోలు,స్వామి, భరత్ మాలి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచారం



**ముమ్మిడివరం,మేజర్‌న్యూస్** : అయినాపురంలో దారుణం వెలుగు చూసింది. మతిస్థిమితం లేని మైనరు బాలికపై అత్యాచారం ఒక వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామం రామారావు పేటలో మతిస్థిమితం లేని మైనర్ బాలికపై ముదే చిన్న బాలయోగి (65) గత కొన్నాళ్లుగా అత్యాచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. బాలిక గర్భం దాల్చడంతో బయటపడిన కామాందుడి కుటిలత్వం బయటపడింది. కామాంధుడిపై కేసు నమోదుచేసి అతనిని అదుపులోకి తీసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ కార్మికుల అర్థ నగ్న ప్రదర్శన



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ఆదివారానికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకాడ భాస్కరరావు, సుంకర నాగేశ్వరరావు, కె.వి.రమణ, డి.భద్రరావు, జి.నాగేశ్వరరావు, బషీర్, డి.రాజు, ఆకుల శివరామకృష్ణ, టి.సాయి, ఎం.అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజుకు చేరిన ఆదివాసీల రిలే నిరాహారదీక్షలు





**- షెడ్యూల్డ్ ఉద్యోగ నియామకాల చట్టం చేయాలి**
**- ఎమ్మెల్యే శిరీషదేవికు ఆదివాసీ నాయకులు వినతి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** షెడ్యుల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలంటూ రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వినతిపత్రాన్ని పంపుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు వెల్లడి ఆదివారం వెల్లడించారు. షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ నోటిఫికేషన్ నుండి మినహాయించి ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక నోటిఫికేషన్ ఇవ్వాలని, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ(టిఏసి)ని ఏర్పాటుచేసి షెడ్యుల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవిను కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ మెమొరాండం ఎమ్మెల్యే ద్వారా గవర్నర్ కు పంపించమని కోరినట్టు తెలిపారు.

దీనిపై ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సానుకూలంగా స్పందించి వెంటనే గవర్నర్ కు పంపిస్తామని చెప్పడం జరిగింది. ఈసందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కంగల పోసిబాబు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు (పేరా 4 ప్రకారం) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేయవలసి ఉండగా, రాష్ట్రంలో నేటికి టిఏసి ఏర్పాటు జరగలేదన్నారు. రాష్ట్ర జేఏసీ కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతం,1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి ప్రత్యేక ఏజెన్సీ ప్రాంత చట్టాలు అమలులో ఉండగా, మైదాన ప్రాంతంలోని సాధారణ పరిపాలన చట్టాలను అమలు చేస్తే ఆదివాసి హక్కులకు తీవ్రమైన భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తారు. డిఎస్సీ-2025 నోటిఫికేషన్ జారీకి సంబంధించిన 15, 16 జీవోలను షెడ్యూల్ ప్రాంత హక్కులకు విఘాతం కలిగించే సాధారణ పరిపాలనకు సంబంధించిన జీవోలే అన్నారు. 2020 లో జిఓ-3 రద్దు అవ్వడం వల్ల ఒక్క ఉద్యోగం రాక ఆదివాసీ నిరుద్యోగులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకు మాత్రమే కల్పించాలని, అలా జరగని పక్షంలో దీర్ఘకాలిక ఉద్యమ కార్యాచరణకు సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జెఏసి నాయకులు కంగల శ్రీనివాసు, కంగల పోసిబాబు, పొడియం పండుదొర, మట్ల కృష్ణారెడ్డి, కర్రి సన్యాసి రెడ్డి, కత్తుల లాస్య, కత్తుల అమృత, కత్తుల రాజశేఖర్ రెడ్డి, మడకం ప్రసాద్, చవలం శుభకృష్ణ, పండా పవన్ కుమార్ దొర, కుంజం అగ్గిదొర, చవలం వెంకన్న దొర, పరదా వెంకన్నదొర, చవలం సత్యనారాయణ, బొగ్గుల కాటంరెడ్డి, కత్తుల రత్న కుమారి, మడకం లచ్చన్న దొర, ఐ.రమణ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ బాధితులకు అండగా నిలుద్దాం..



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే -2025ను పురస్కరించు కొని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కుటుంబాలకు అండగా నిలుస్తామని జిల్లా కుష్టు వ్యాధి ఎయిడ్స్ & టి.బి. నియంత్రణ డాక్టర్ సిహెచ్ వి భరత లక్ష్మి భరోసాను ఇచ్చారు. ఆదివారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ నుండి గడియారపు స్తంభం సెంటర్ వరకు సిబ్బంది ఎన్జీవోల సిబ్బందితో ర్యాలీ నిర్వహించి గడి యార స్తంభం సెంటర్ నందు కొవ్వొత్తులు వెలిగించి మానవహారాన్ని నిర్వహించి హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ అంశాలపై ప్రతిజ్ఞ చేయిం చారు "మేము గుర్తించుకుం టాం, మేము మాట్లాడు తాం, మేము నడిపిస్తాం" అనే నినాదంతోఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే-2025 ను నిర్వహించినట్లు ఆమె వెల్లడించారు. హెచ్.ఐ.వి.తో మరణించిన వారి ఆత్మకుశాంతి కలగాలని మరియు హెచ్.ఐ.వి.తో జీవిస్తున్నవారికి అండగా నిలుస్తామని ప్రపంచఆరోగ్య సంస్థఈక్యాండిల్ లైట్ మెమోరియల్ డేను ప్రతీ సంవత్సరం మేనెల మూడోవారంలో జరిపించాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీనిలోభాగంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు ప్రకారం, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెడికల్ & హెల్త్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. తో మరణించిన వ్యక్తుల వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తులను వెలిగించి అంజలి ఘటిస్తూ హెచ్.ఐ.వి. ఎయిడ్స్‌పై ఉన్న అపోహాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ వల్ల ప్రాణాలు కోల్పోయినవారిని గౌరవించడానికి, హెచ్ఐవి ఎయిడ్స్‌తో జీవిస్తున్నవారికి మద్దతును చూపించడానికి, సోకినవారి పట్ల ఉన్న కళంకాన్ని తగ్గించడానికి సమాజ అవగాహన కొరకు ర్యాలీని నిర్వహించి ఎయిడ్స్ నివారణ అంశాలపైసమాజంలో అవగాహనను పెంపొందిం చామన్నారు. ప్రతి ఒక్కరూ విలువైన, సురక్షితమైనవారనే భావించే సమాజాన్ని నిర్మించడానికి అందరం అంకితభావంతో ఉన్నామని, ఎయిడ్స్‌పై విజయం సాధించే ప్రపంచం కోసం కృషి చేయడం కొనసాగించడానికి కాంతిప్రకాశంమనకు స్ఫూర్తినిస్తుందన్నారు. వివక్షతను ఎదుర్కోవడానికి ఉద్దేశించిన కార్యక్రమమన్నారు. హెచ్.ఐ.వి. భాధి తులకు వారి కుటుంభాలకు అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ ఎ.బుజ్జి బాబు, ఎ.ఆర్.టి. వైద్యాధికారులు సిబ్బంది, కోస్టల్ పాజిటివ్ పీపుల్ సిబ్బంది, ఐ.సి.టి.సి. &డి.ఎస్.ఆర్.సి.సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, జన కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది, జిల్లా టి.బి. సిబ్బంది, జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఎయిడ్స్‌పై కళాజాత ద్వారా అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం వైజ్ మరియు సిహెచ్‌సి హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతీ సంవత్సరం మే 3వ ఆదివారం నిర్వహించే హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారి ఆత్మకు శాంతి జరగాలని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి దర్గా సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆసుపత్రి వైద్యులు డా.సూర్యకుమారి, బి.శ్రీనివాసరావులు ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాస్, వి.హెచ్.ఎస్. సిబ్బంది, వైజ్ ప్రెసిడెంట్ బి.మల్లేశ్వరి, ప్రాజెక్ట్ డైరెక్టర్ జయ, ప్రోగ్రాం మేనేజర్ ఎల్.శైలజ, జార్జ్‌ముల్లర్, వై.ప్రవీణ్, ఎ.ఎన్.ఎం., ఎడ్యుకేటర్స్, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా స్థానిక సంత మార్కెట్ వద్ద ఎయిడ్స్‌పై కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

## కడపలో జాతీయ మహానాడు సభ వేదికకు స్థల పరిశీలన చేస్తున్న మహానాడు కమిటీ సభ్యులు మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ మహానాడు ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించేందుకు కడప జిల్లా మండలం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో సభా వేదిక ఏర్పాట్ల కోసం స్థల పరిశీలన చేసిన మహానాడు కమిటీ సభ్యులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జగ్గంపేట శాసనసభ్యులు,తిరుమలతిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, సిద్ధప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మహానాడు కు వచ్చే అతిథులకు వసతి ఏర్పాట్లు, మహానాడు సభ వేదిక అలంకరణతో పాటు వచ్చిన వారందరికీ రాయలసీమ సాంప్రదాయ వంటకాలతో విందు భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతోందని మహానాడు కమిటీ సభ్యులు తెలియజేశారు.

# హామీలు తుంగలో తొక్కి గొప్పలా?




**- మోసపూరిత వాగ్దానాలతో మహిళలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం- జమ్మలమడక నాగమణి**

**కాకినాడ, మేజర్‌న్యూస్** : సూపర్ సిక్స్ అంటూ సాధ్యం కానీ పథకాలను ఎజెండాలో చేర్చి సూపర్ మోసాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పథకాలను అమలు చేయలేక చేతులెత్తేసిందని రాష్ట్ర వైసీపీ మహిళా విభాగంఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. ఆడబిడ్డల భవిష్యనిధి, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను ఇచ్చి మహిళలను ఉద్ధరిస్తానని గొప్పలు చెప్పిన చంద్రబాబు ఎప్పటిలాగే తనకు అలవాటైన మోసాలతో మహిళలను మరొక్కసారి మోసం చేశారని అన్నారు. అధికారం చేపట్టి ఏడాదికాలం గడుస్తున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయకపోగా కర్నూలు లో జరిగిన సభలో ఇప్పటికే మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించారని కర్నూలు సభలో చంద్రబాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. మహిళలలో పేదరికం తనకు కనిపిస్తే 2029 లో పథకాలు అమలు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు మహిళలలో కనిపించిన పేదరికం అధికారం చేపట్టాక చంద్రబాబు కళ్ళకు కనిపించడం లేదని దీనిని బట్టి చూస్తే ముఖ్యమంత్రి తనకు నచ్చిన కొంతమంది అభివృద్ధి చెందిన ముఖ్యులకే ముఖ్యమంత్రి కానీ పేదలైనవారికి పేదలైన మహిళలకు ముఖ్యమంత్రి కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా నేరుగా వాళ్ళ అకౌంట్లోకి డబ్బులు జమ చేసేవారని దీంతో మహిళలు ఆర్థికంగా బలపడి అభివృద్ధి చెందేవారని తెలిపారు. అయితే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు అన్ని విధాల ఆదుకుంటానంటూగొప్పలు చెప్పిన చంద్రబాబు ఏడాది పాలన గడుస్తున్న ఏఒక్కపథకాన్ని మహిళలకు అందజేయలేదని ఆమె వాపోయారు. ఇలా ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ ఒక్కొక్కటి నిర్వీర్యం చేస్తూ మహిళలను మరొకసారి చంద్రబాబు మోసం చేశారని అన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ఇప్పటికే కూటమి పాలనపై వ్యతిరేకతతో ఉన్నారని ఆమె అన్నారు. మహిళలను మోసం చేసిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలంమనజాలదని త్వరలోనే ప్రభుత్వంపై, ప్రభుత్వం ఇచ్చిన బూటకపు హామీలపై మహిళలు తిరగబడే రోజు వస్తుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 1,61 వేల కోట్లు అప్పు చేసిందని, ఆ ధనాన్ని ఏమి చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నిడదవోలు ఏబీఎస్ టౌన్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీపై అవగాహన సదస్సు

**-ముఖ్యఅతిథిగా ప్రముఖ పత్రిక సంపాదకుడు సతీష్ చంద్ర**

**పెరవలి,మేజర్‌న్యూస్** : మే19వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు నిడదవోలులోని ఏబీఎస్ టౌన్ హాల్ నందు ప్రముఖ పత్రిక సంపాదకులు సతీష్ చంద్ర ముఖ్యఅతిథిగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టానికి అణువణువునా తూట్లేనా అన్న అంశంపై సభ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ న్యాయవాది వెన్నపు సుధాకర్ తెలియజేశారు. దళితులు క్రైస్తవ్యం తీసుకున్నంత మాత్రాన వారి బ్రతుకు మారడం లేదని వారిని కుల దృక్పథంతోనే చూస్తున్నారని దాని సాకుగా తీసుకొని ఎస్సి ఎస్టిఅట్రాసిటీ చట్టాన్ని కోర్టు రాజకీయ పార్టీలు నిర్వీర్యంచేస్తున్నాయని అసలు ఈ చట్టం 1986కారంచేడు దళిత క్రైస్తవులను దారుణంగా చంపివేసినం దుకు దేశవ్యాప్తంగా చేసిన ఉద్యమ ఫలితంగా ఈ చట్టం వచ్చిందని అప్పుడు చనిపోయిన తేళ్ల మోషే వళ్ళ యెహోషువ, దుడ్డు వందనం, దుడ్డు అబ్రహం మొదలు వారు వున్నారు వారు కూడా క్రైస్తవ పేర్లు ఉన్నాయని గుర్తు చేశారు .కానీ నేటి ప్రభుత్వాలు కోర్టులు వలన రక్షణ లేకుండా పోయిందని. ప్రజలను చైతన్యంచేయడానికిఈసభ నిర్వహిస్తున్నట్లుఈకార్యక్రమానికి ప్రతిఒక్కరు పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.




# 19న మందకృష్ణ మాదిగ కాకినాడ రాక

**కాకినాడ,మేజర్‌న్యూస్** : మాదిగ జాతి అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన కొండేపూడి శ్యామ్ బాబు మాదిగకు నివాళులు అర్పించేందుకు ఈనెల 19వ తేదీన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కాకినాడ నగరానికివిచ్చేయనున్నారని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి జాతీయ నాయకులు ముమ్మడివరపు చినసుబ్బారావు మాదిగ తెలిపారు. కాకినాడ నగరంలో స్థానిక లేడీస్ క్లబ్ వద్దగల పార్కు ఆవరణలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఆర్పిఎస్,ఎంఎస్పి జాతీయ నాయకులు ముమ్మడి వరపు చినసుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులుగా పనిచేసిన కొండేపూడి శ్యామ్ బాబు మాదిగ ఇటీవల పరమపదించిన నేపధ్యంలో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ శ్యామ్‌బాబు కుటుంబాన్ని పరామర్శించి, సంస్మరణ సభలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ఇన్చార్జిలను ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిని నియంత్రించే విధంగా కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో దొంగలను నియంత్రించడమే కొండేపూడి శ్యాంబాబు మాదిగకు తాము ఇచ్చే నిజమైన నివాలి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, వీరబాబు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం మాస్టర్, ఎంఎస్‌పి కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనంతవరపు రాజు మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ, మాదిగ లాయర్ల ఫెడరేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కిలాడి దయానందరాజు, ఎంఐఎఫ్ జిల్లా అధ్యక్షులు చాట్ల ఆశీర్వాదం, ఎంఎంఎస్ నాయకురాలు మోటుకూరి వరలక్ష్మి, తుమ్మలపల్లి చిన్న, కింతాడ సత్తిబాబు, నందిక వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# రూ.30 లక్షలు విలువైన బంగారు శఠారి బహూకరణ



**అయినవిల్లి,మేజర్‌న్యూస్** : కొత్తపేట మాజీ ఎమ్మెల్యే మంతెన సుబ్బరాజు కుటుంబ సభ్యులు అయినవిల్లి మండలం అయినవిల్లి విఘ్నేశ్వరస్వామివారికి భారీ విరాళం అందించారు. 30 లక్షలు రూపాయలు విలువ కలిగిన 369 గ్రాముల బంగారు శఠారిని ఆదివారం స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి, దాతలను శేష వస్త్రములతో సత్కరించి, వేద ఆశీర్వచనం అందజేసారు.

# మద్యం బాటిల్స్‌తో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**ఎస్సై నరసింహమూర్తి**

**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్**: మండలంలోని వేరు వేరు ప్రాంతాల్లో మద్యం బాటిల్స్‌తోఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నరసింహ మూర్తి తెలిపారు. రాజవొమ్మంగి గ్రామంలో 10బీరు బాటిల్స్‌తో ఒక వ్యక్తిని, కిమ్మల గడ్డ గ్రామంలో9, 180 ఎంఎల్ మద్యం బాటిల్స్‌తో ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారికి వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

# మూలారెడ్డి కళాపరిషత్ జాతీయస్థాయి సాంఘిక నాటిక పోటీలు

**- ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి,మేజర్‌న్యూస్**: మండలంలోని, రామవరం గ్రామంలో నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ జాతీయస్థాయి సాంఘిక నాటిక పోటీలు ఈనెల 21వ తేదీన నుండి 24వ వరకు జరుగుతాయని అనుపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరి సమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1989లో స్థాపించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఒక ప్రతిష్టాత్మక సంస్థగా ఉన్న నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ ప్రతి సంవత్సరం కూడా వివిధ రంగాల్లో నిష్ణాతులు అయిన మహానుభావులకి పరిషత్ తరపున సత్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం ముఖ్యఅతిథిగా మహ గ్రూప్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ దంపతులకు నమస్కారం చేయడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా ఆరోజు ముఖ్య అతిథులుగా రాష్ట్ర గనులఅబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్,రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, అదే విధంగా సాహితీ రంగానికి, కళారంగానికి సేవలందిస్తున్న పూర్వపు మంత్రివర్యులు, ఎమ్మెల్యే మండలిబుద్ధ ప్రసాద్ , ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు.అదే విధంగా ప్రముఖ సినీ నటుడు గౌతమ్ రాజు, అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన అభినయ నాటక కళాపరిషత్తు అభినయ శ్రీనివాస్,రాష్ట్ర పరిషత్తు నిర్వహకుల సమాఖ్య అధ్యక్షులు బుద్ధాలవెంకట రామారావు మొదటి రోజు కార్యక్రమ లలో పాల్గొనడం జరుగుతుంది. తదుపరి నాటికలు ప్రదర్శన మే 22,23 నాటిక నాటికల ప్రదర్శనలు అయినతర్వాత మే24 బహుమతి ప్రధానోత్సవ సభలో రాష్ట్రకార్మికశాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్,రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని అన్నారు. ఇటీవల ఉభయ గోదావరి జిల్లాల నుంచి శాసనమండలికి,రాజ్యసభ కి ఎన్నికైన సభ్యులకు సత్కార కార్యక్రమాలు ఉంటాయని, తెలుగుదేశం పార్టీ నుంచి రాజ్యసభ ఎన్నికైన సానా సతీష్‌కి, బిజెపి నుంచి రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణకి బిజెపి తరఫున శాసనమండలికి ఎన్నికైన సోము వీర్రాజుకి అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నుంచి శాసనమండలికి ఎన్నికైన పేరాబత్తుల రాజశేఖరకి ఈ నలుగురికి సత్కార కార్యక్రమం ఉంటుందని అన్నారు. కళాకారులు,కళాభిమానులు మూలారెడ్డి గారి అభిమానులు కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

# టీడీపీతోనే బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం





- అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం
- ఆగస్టు నాటికి హామీలన్నీ నెరవేరుస్తాం
- నాయకులు వాసంశెట్టి సత్యం, గన్ని కృష్ణ, రెడ్డి సుబ్రమణ్యం

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర అభివృద్ధి, ప్రతి పేదవాని కుటుంబానికి సంక్షేమ పథకాల అమలు చేయడమే తెలుగుదేశం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నీతి, నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరన్నారు.ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ్ మండపంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన రామచంద్రపురం నియోజకవర్గ మహానాడు పండగ వాతావరణంలోనిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు గన్ని కృష్ణ, తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డిసుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు గోపాలబాబు,చింతపల్లి వీరభద్రరావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేసి అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు. ఈ సమావేశంలో పార్టీ కోసం, భవిష్యత్ లో తీసుకొనే సంక్షేమ కార్యక్రమాలు మైనారిటీ, వాణిజ్య, మహిళ, యువత, కార్మికుల సంక్షేమంపై, నిరుద్యోగ నిర్మూలనపై పలు తీర్మానాలు చేసి ఆమోదింప చేశారు.తొలుత సభాధ్యక్షులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి పేదవాడికి గూడు, గుడ్డ, నీడ, అందించాలని ఆశయంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పేదవర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని,ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పరితపించే ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అనేక వేధింపులకు గురిచేశారన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆశయాలను పునికి పుచ్చుకుని మంత్రి సుభాష్ పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కడప మహానాడు సభల పరిశీలనకు వెళ్లిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చరవాణి ద్వారా మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు.

ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గంఅభివృద్ధి చేస్తానని, పది మాసాల కాలంలో రూ.116 కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి చేశామన్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, కార్యకర్తల సంక్షేమం కృషి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అనిస్వర్గీయ నందమూరి తారకరామా రావు జయంతిని పురస్కరించుకొని మే 27, 28, 29 తేదీలలో రాష్ట్ర మహా నాడు నిర్వహించడం, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలో మహానాడు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పేద వర్గాలకు పింఛన్ అమలు, కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, 45 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎన్ని ఆటుపోట్లు ఎదుర్కొన్న పేద వర్గాల కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు

ఈనెల 22పార్లమెంట్‌మహానాడు అమలాపురంలో జరుగుతుం ది అన్నారు.రానున్న ఆగస్టు నాటికి హామీలన్నీ అమలు చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమలు జరుగుతాయి అన్నారు.ఈకార్యక్రమంలో నగరఅధ్యక్షులు కడియాల రాఘవన్ స్వర్గీయ ఎన్టీ రామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని,పలు తీర్మానాలు ప్రవేశపెట్టి సభ్యులచే ఆమోదింప చేశారు.ఈ కార్యక్రమంలో గరికపాటి సూర్య నారాయణ, అక్కల రిశ్వంత్ రాయ్,నెక్కింటి బాల కృష్ణ, మేడిశెట్టి సూర్యనారాయణ, గుత్తుల బుల్లి రాజు, సలాది పట్టాభి రామయ్య, పెంకే సాంబశివరావు, కొత్తపల్లి శ్రీను, జాస్తి విజయలక్ష్మి,చిన్ని కృష్ణ, పేపకాయల నారాయణరావు,మేడిశెట్టి రవికుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

# 'రియల్ ఏస్టేట్ ప్రాజెక్ట్స్ మేనేజ్మెంట్&ఖర్చు'పై రాష్ట్రస్థాయి సెమినార్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రోజురోజుకు భవన నిర్మాణం మరియు లేఔట్ అభివృద్ధి ప్రాజెక్ట్స్ కుంటుపడుతున్న తరుణములో రియల్ ఏస్టేట్ రంగాలలో ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేందుకు నారెడ్కో వంటి సంస్థలు ముందుకువచ్చి బిల్డర్లకు, డెవలపర్లకు, ఇంజినీర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలసిన అవసరం ఎంతైన ఉందని నారెడ్కో స్టేట్ ప్రెసిడెంట్ గద్దె చక్రధరరావు మరియు జె.ఎన్.టి.యు.కె. మాజీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ కె.విఎస్.జి.మురళీకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ జె.ఎన్.టి.యు.కె అలూమిని ఆడిటోరియంలో నారెడ్కో ఆధ్వర్యంలో రియల్ ఏస్టేట్ ప్రాజెక్ట్స్ మేనేజ్మెంట్ & ఖర్చు అనే అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి నారెడ్కో కాకినాడ చాప్టర్ సెక్రటరీ కాటంరెడ్డి ఉపేష్ స్వాగతం పలికారు. నారెడ్కో కాకినాడ ప్రెసిడెంట్ పేర్ల వెంకట వేణుగోపాలరావు అద్యక్షత వహించగా నారెడ్కో స్టేట్ ప్రెసిడెంట్ గద్దె చక్రధర రావు ముఖ్య అతిధిగాను జె.ఎన్.టి.యు.కె. మాజీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ విశిష్టఅతిధిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను నారెడ్కో సభ్యులు పర్యావరణ పరిరక్షణ బయో డైవర్సిటిని దృష్టిలో పెట్టుకుని దాన్యం కుచ్చులు అందించి వినూత్నంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి గద్దె చక్రధర రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాలకు లాభం చేకూర్చేలా తీసకువస్తున్న నూతన చట్టాలపై సభ్యులకు అవగాహన పెంచి మరింత మెరుగైన సవరణలను తీసుకురావడం కోసం పనిచేస్తుందన్నారు. విశిష్ట అతిధి జె.ఎన్.టి.యు.కె. మాజీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ రోజురోజుకు బారీగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్డర్స్ డవలపర్స్ ఒకరికోకరు పోటీ పడి రేట్ల విషయంలో రాజీ పడి నష్టల బారిన పడుతున్నారని వీటిని తగ్గించుకునేందుకు ఇటువంటి సెమినార్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యవక్త నారెడ్కో కాకినాడ చాప్టర్ ప్రెసిడెంట్ పేర్ల వెంకట వేణుగోపాలరావు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ నిర్వహణ-ఆలోచన నుండి ప్రాజెక్ట్ను విజయవంతముగా పూర్తిచేయుట మరియు ప్రాజెక్ట్ ఖర్చుపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేసారు. ఈసందర్భంగా నారెడ్కో కాకినాడ చాప్టర్ ప్రెసిడెంట్ పి.వి. గోణుగోపాలరావు, సెక్రటరీ ఉపేష్, ట్రెజరర్ నాగేశ్వరరావులు కార్యక్రమ వివరాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో నారెడ్కో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, దండెం రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ వి.వి.రమణమూర్తి, జాయింట్ సెక్రటరీ పెన్మెత్స పృద్వీరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్,యాళ్లవెంకటేశ్వరరావు,రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చినఇంజనీర్లు, బిల్డర్స్, డెవలపర్స్ పాల్గొన్నారు.

## తిరంగా యాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు




**రావులపాలెం,మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో మన సైనిక దళాలకు సంఘీభావంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి తో కలిసి పాల్గొన్నారు. జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, కె.వి. సత్యనారాయణ రెడ్డి, ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్న ఈ కార్యక్రమం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నుండి కళా వెంకట్రావు విగ్రహం వరకూ నిర్వహించిన ఈ ర్యాలీలో భారత సైనికులకు జై అంటూ నినాదాలు హోరెత్తింది. అలాగే స్థానిక మాజీ సైనికులను ఎమ్మెల్యే సత్యానందరావు దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఎస్ఎల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవం

- పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంమండలం రావులపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.బి. హాస్పిటల్స్ వారి ఎఎస్ఎల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుతో కలిసి ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కోనసీమ ముఖద్వారంలో రావులపాలెంలో ప్రజలకు అందుబాటులో ఉండే అన్ని వైద్య సదుపాయాలతో ఇటువంటి హాస్పటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమని గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో సొంత గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్లు దంపతులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్త జనంతో సోబిల్లిన వాడపల్లి క్షేత్రం

- అన్నదాన భవన నిర్మాణానికి రెండు లక్షలు విరాళం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయ ఆదివారం భక్త జనంతో శోభిల్లింది. ఏడువారాల నోము నోచుకునే భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించాయి. అన్నదాన భవన నిర్మాణానికి ఉండి మండలం మహదేవపట్నంకు చెందిన పి.సూర్య నిఖిల్, హేమలత లక్ష్మిపావని,కాబోయే దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.2,00,116లు అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.